# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 2, ఏప్రిల్ 2023 | 8 పేజీలు


## అర్హత గల లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు



వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ, సినిమాటోగ్రఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

2 లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 32

సహర్
ఉ॥ 04 : 45





# భూములు అమ్మడం అంటే తెలంగాణను అమ్మడమే

భూములు అమ్మి నిధులు సమకూర్చుకోవడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది.
- తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది రాష్ట్ర సంపద కాపాడుకోవడానికి, అమ్మడానికి కాదు
- నిరుద్యోగ భృతి ఇస్తానన్న కేసిఆర్ భృతి ఇవ్వలేదు, ఉద్యోగాలు ఇవ్వలేదు...
- సింగరేణిలో ఉద్యోగాలు కోల్పోయి కార్మికులు ఉపాధి కోసం వలస వెళుతున్నారు.
- టిఎస్‌పిఎస్ స్వతంత్రపత్తి కలిగిన వ్యవస్థ రాష్ట్రపతి వీరిపై చర్యలు తీసుకోవాలి

వివరాలు 7 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

భూములు అమ్మడం అంటే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మడమే అని, ప్రభుత్వ ఆధినంలోని భూములను అమ్మి నిధులు సమకూర్చుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో ఆయన చేపట్టిన పాదయాత్ర శనివారం నెన్నల మండలంలోని ఆవడం గ్రామంలో కొనసాగింది. మధ్యాహ్నం విరామ సమయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మడం అంటే భావితరాలను ప్రమాదంలో నెట్టివేయడమేనని అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ పక్కల ఉన్న ప్రభుత్వ భూములను అమ్మే ఆలోచన కేసిఆర్ ప్రభుత్వం విరమించుకోవాలని హెచ్చరించారు.

# స్త్రీ నిధిలో జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు

2 లో..

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో స్త్రీనిధి రుణాలు అనుకున్నదానికంటే నిర్మల్ జిల్లా రుణవితరణలో 105 శాతం సాధించి, పాదుపు చేయడంలో వందశాతం ఉన్నందున జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు.




ముజ్గి ఆరోగ్యగ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి పురస్కారం



-సిపి.రెమా రాజేశ్వరి

# బహిరంగ ప్రదేశాలో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు పొడగింపు

2 లో..



# పది పరీక్షలకు సన్నద్ధం

వివరాలు 2 లో..

... ఈనెల 3 నుండి పరీక్షలు ప్రారంభం
... పది జీపీఏ సాధించడమే లక్ష్యం

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:** విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు పదో తరగతి తొలిమెట్టు. పదో తరగతి విద్యార్థులు చూపే ప్రతిభ ఆధారంగానే వారు ఎంచుకున్న లక్ష్యం వైపు సులభంగా చేరుకోగలుగుతారు.



సుధాకర్
ప్రధానోపాధ్యాయుడు

# పది పరీక్షలకు సన్నద్ధం

**... ఈనెల 3 నుండి పరీక్షలు ప్రారంభం**
**... పది జీపీఏ సాధించడమే లక్ష్యం**

**మొదటి పేజి తరువాయి:** పదో తరగతి పరీక్షలు ఈనెల 3 నుండి ప్రారంభం కానున్నాయి. దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యార్థులను తీర్చిదిద్ది పరీక్షలకు సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సత్తా చాటుతారని ఉపాధ్యాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

పరీక్షలకు ముందు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, ముఖ్యంగా పిల్లలను టీవీలకు, స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండాలి. పిల్లలు పూర్తి సమయం చదువుపైనే కుండా కాస్త సమయం విశ్రాంతి తీసుకుంటే మంచిది. ప్రాణాయామం, యోగా వల్ల మానసికోల్లాసం వారితో మరింత ఉత్సాహం నింపుతుంది. ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న పిల్లలకు బయటి తిండ్లు, హోటల్ ఫుడ్ దూరంగా ఉండాలి. బయట పదార్థాల వల్ల అసలే వేసవికావడంతో డీహైడ్రేషన్ అయ్యే ప్రమాదముంది. పిల్లలు పరీక్షలకు సిద్ధమయ్యే రోజుల్లో వారిని తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలి. 10/10 జీపీఏ సాధించాలి, స్కూల్లో ఫస్ట్ రావాలని ఒత్తిడి చేయొద్దు. ఒత్తిడితో ఆందోళనకు గురయ్యే ప్రమాదముంది. మంచి మార్కులతో పాస్ అవ్వాలంటూ పిల్లలతో పాజిటివ్‌గా మాట్లాడుతూ ఉండాలి.

**భయం వీడితే విజయం...**

ప్రధానంగా ఏడాదంతా చదివింది. ఒక ఎత్తైతే పరీక్షల్లో భాగా రాయడం మరింత ప్రధానం. ఈ సమయం అత్యంత కీలకం. విద్యార్థులు ఒత్తిడికి గిరికావొద్దు. ఉదయం 4 నుండి 6 గంటల మధ్య పునశ్చరణ చేయాలని ఆ సమయంలో ప్రశాంతంగా ఉయడడంతో చదివింది గుర్తుంటుందని నిపుణులు చేబుతున్నారు. అదే విధంగా నిత్యం అవసరమైనంత సమయం నిద్రకు కేటాయించాలి. ఎక్కువగా మేల్కొని చదివితే అనారోగ్యానికి గురవుతారు. చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్త పాటించాలి. ఎక్కువగా ఎండకు తిరగడం,గంటల తరబడి చదవడం,చికిన్ వంటి మాంసాహారం,రోడ్ల పక్కన చల్లని పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి. నీరు బాగా తాగాలి. గతంలో విద్యార్థులు నేర్చుకున్న. చదవిని పుస్తకాలు,మెటీరియల్, రాసుకున్న నోట్‌బుక్స్‌నే పునశ్చరణ చేయాలి. పరీక్షలంటే భయాన్ని వీడితేనే విజయం సొంతమవుతుందని గమనించాలి.

**10 జీపీఏ సాధిస్తాం : నాయికిని అమూల్య, పదో తరగతి విద్యార్థిని**



పదో తరగతి పరీక్షలకు ఇప్పటికే సిద్ధమయ్యా. ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తా. 10కి 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా చదువుతున్నా. మా తల్లిదండ్రులకు, మా పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తా అనే నమ్మకం ఉంది. పరీక్షలంటే భయం లేదు. ఒత్తిడి లేకుండా పరీక్ష రస్తా.

**చక్కగా బోధించారు : ఆడె సింధు,పదోతరగతి విద్యార్థిని**



ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ధీటుగా మా పాఠశాల నుంచి అత్యుత్తమ మార్కులు సాధిస్తాం. మా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చక్కగా బోధించారు. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేశారు. ఉపాధ్యాయులు మమ్మల్ని చక్కగా తీర్చిదిద్దారు. పరీక్షల తీరుతెన్నులు తెలిపి ధైర్యాన్ని నింపారు.

**వందశాతం ఉత్తీర్ణత సాధిస్తాం : సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీఎస్ఎస్ చింతగూడ**

మా పాఠశాలలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధిస్తారనే నమ్మకం ఉంది. వారికి అన్ని సౌకర్యాలతో విద్యను అందించాం. మోటివేషన్ క్లాసులు నిర్వహించి పరీక్ష పట్ల భయాన్ని తొలగించాం.

# అర్హత గల లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి:** అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను అర్హత గల త్రి లబ్దిదారుడికి అందే విధంగా పూర్తి స్థాయి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2వ విడుత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళ, జి.ఓ. నెం.58, 59,76,118 పోడుభూములు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల ఇండ్ల పథకం అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధకశాఖ, సినిమటోగ్రఫీ మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, పథకాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్దిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో సంపద పెంచే దిశగా ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణి పథకం 2వ విడత పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్రంలోని గొల్లకుర్మలకు, యాదవులకు 75 శాతం రాయితీతో గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 7.31 లక్షల మంది లబ్దిదారులను ఎంపిక చేసి 50శాతం మొదటి దశలో పంపిణి పూర్తి చేశామని ప్రస్తుతం 2వ విడుత గొర్రెల పంపిణి క్రింద పెండింగ్లో ఉన్న 3.38లక్షల మందికి గొర్రెల యూనిట్ల పంపిణి జరుగుతుందని తెలిపారు. గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం 1 లక్షా 25వేల రూపాయాల నుండి 1లక్షా 75వేల రూపాయాలకు పెంచిందని, వీటిలో 25శాతం అంటే 13వేల 750రూపాయలు లబ్దిదారుడి వాటా, మిగిలిన ఒక 31వేల 250 రూపాయలు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని జిల్లాలో ఉన్న లబ్దిదారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్దిదారుల నుండి వాటా సేకరించాలని, గొర్రెల కొనుగోలుకు సంబంధించి సమీపంలో ఉన్న మార్కెట్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, ప్రతి జిల్లా నుంచి సీనియర్ స్థాయి అధికారిని నియమించి గొర్రెలను కొనుగోలు చేయడంజరుగుతుందని, ప్రతి గొర్రెకు భీమా సౌకర్యం జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో వెంటనే గొర్రెల రవాణ కోసం టెండర్లు చేపట్టాలని, గొర్రెల కొనుగోలుకు సంబంధించి లక్ష్మా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కలెక్టర్ల ఆధ్వర్యంలో పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 47 రోజుల్లో 97 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 15.65 లక్షల రీడింగ్ కంటి అద్దాలు, 12.18లక్షల ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలను పంపిణి చేయడం జరిగిందని ఆర్డర్ చేసి జిల్లాలకు 7.4 లక్షలకు పైగా ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు చేరాయని తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రిప్షన్ కళ్లఅద్దాలు త్వరితగతిన లబ్దిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద వహించాలని, కంటివెలుగు శిబిరాల నాణ్యత నిరంతరం పరిశీలించాలని, జిల్లాలో ఉన్న క్వాలిటి కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలని తెలిపారు. మహిళ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 22వేల 333 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించి 1వేయి 132 మందికి తదుపరి చికిత్స కోసం సిఫారసు చేయడం జరిగిందని. ఆరోగ్య మహిళ కార్యక్రమాంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రిఫరల్ ఆసుపత్రిలలో అవసరమైన వసతులు కల్పించి పూర్తి చికిత్స ఉచితంగా అందించడం జరుగు తుందని తెలిపారు. ఉన్నాయని, తహసిల్దార్లు నమోదు చేసిన వివరాలు ఆర్‌డిఓలు ధృవికరించాలని, ఈ ప్రక్రియ 3 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. భూముల క్రమబద్ధికరణ అంశానికి సంబందించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118లకు సంబంధించి పనులను వేగవంతం చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు 58కు సంబంధించి పెండింగ్ పట్టాల పంపిణీ వారం రోజుల్లో పూర్తి చేయాలని, ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 59కు సంబంధించి క్రమబద్దికరణ రుసుము వసూలు పై శ్రద్ద వహించి త్వరితగతిన రూసుము వసూలు ప్రక్రియ పూర్తి చేసి పట్టాలు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 కింద దరఖాస్తు చేసుకునేందుకు కలినఓపంచడం జరిగిందని, కటాఫ్ తేది 2023 జూన్ 2 వరకు పొడగించి ఎప్రిల్ 30 వరకు దరఖాస్తు స్వీకరణకు గడువు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58,59లో తిరస్కరణకు గురైన దరఖాస్తులు మరోసారి పునపరిశీలన చేసుకోని నూతన విభజన ప్రకారం అర్హత గల వారికి సమాచారం అందిచాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారులు కేటాయింపులో మంచి పురోగతి ఉందని ఈ నెల 15 నాటికి లబ్దిదారుల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మట్లాడుతూ జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను అధికారుల సమన్వయంతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమం నిర్వహణ కొరకు 40శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు, రీడింగ్ అద్దాలు పంపిణితో పాటు ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాల కొరకు అర్డర్ చేసి అందించడం జరుగుతుందని, ప్రతి రోజు క్వాలిటి కంట్రోల్ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్యా సేవలు అందిచడం జరుగుతుందని, ఈ మేరకు సేవలను సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. జివో నం.76లో భాగంగా జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు పట్టాలు పంపిణి చేయడం జరిగిందని, మిగిలి ఉన్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు పొడగింపు

## అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి:** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, జోన్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తునామని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియులు, మద్యం సేవించి పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు01.04.2023 నుండి01.05.2023 వరకు కొనసాగుతాయని తెలిపారు.

**డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు...**

మంచిర్యాల,జోన్‌లలో డీజే సౌండ్, డ్రోన్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విధ్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సంర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఈ నిషేధాజ్ఞలు 01.01.2023నుండి 01.05.2023 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి.., పై రెండు విషయాలపై నిషేధాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# స్త్రీనిధిలో జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు

**మొదటి పేజి తరువాయి:** 2021-22 ఆర్థిక సంవత్సరానికి స్త్రీనిధి రుణాలు 4.56 టార్గెట్ ఉండగా, 6.63 ప్రగతితో 163 శాతంతో సరస్వతి మండల సమాఖ్య ముధోల్ మండలం తెలంగాణలోనే మొదటిస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్త్రీనిధి 10వ వార్షికోత్సవంలో అవార్డుకి ఎంపికైందని, అలాగే జిల్లాలోని ముధోల్ మండల సమైక్యకు రుణ వితరణలో 120 శాతం అలాగే రికవరీలో 100 శాతం పొదుపు చేయడంలో ప్రతీ గ్రామసంఘం 100 శాతం ఉన్నందుకుగాను ఉత్తమ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని కలెక్టర్ అభినందనలు తెలిపారు. వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిలో 2021-22 సంవత్సరానికి గాను ముజ్గి గ్రామపంచాయతీకి చోటు దక్కడంతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో విజయలక్ష్మి, ఎంపిడివో సాయిరాం, ఎంపివో సురేష్‌బాబు, సర్పంచ్ పి.రాజమణి, పంచాయతీ కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటా

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*






కార్మికులకు అండగా ఉంటూ కార్మికులకు రావ ల్సిన హక్కుల సాధ నకు తన వంతు కృషిచేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో కాగజ్‌నగర్ తాపీ భవన నిర్మా కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూలీ పనులు చేసుకుంటూ పూటగడుపుకునే కార్మికులకు కష్టమొస్తే వారిని కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. తాపి పని కిందికి వచ్చే కార్మికుల అందరికి కోసం ప్రభుత్వ భూమి భవన నిర్మాణం కోసం 25 లక్షల రూపాలయను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ కార్మికుడు ప్రభుత్వ కార్మికశాఖ నుండి గుర్తింపు కార్డు తప్పరిసరిగా తీసుకోవాలని, కార్మికుడికి కావల్సిన హక్కుల కోసం కృషిచేస్తా అని అన్నారు. కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి ఒకరికొకరు సహకరించుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తాపి,టైల్స్, పెయింటర్స్, ప్లంబింగ్,ఎలక్ట్రిషన్ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# వేధిస్తున్న కోతుల బెడదా

- వ్యక్తిపై దాడి, తీవ్రగాయాలు
- మండల కేంద్రంలో గుంపులు గుంపులుగా సంచారం
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- చర్యలు చేపట్టాలని ప్రజల వేడుకోలు





పెంబి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో కోతుల బెడదా రోజు రోజుకు తీవ్రమవుతోంది. చిన్న పిల్లలపై వృద్దులపై ఇష్టారీతిన ధాడులకు పాల్పడుతున్నాయి. మండల కేంద్రానికి చెందిన దావుల నర్సయ్య అనే వ్యక్తిపై శనివారం ఒక భారీ కోతి దాడిచేసింది. తన కొత్త ఇంటి వద్ద స్లాబుకు నీరు పడుతున్న క్రమంలో అతనిపైకి ఒక్కసారిగా దూకి మేడమీద నుంచి కిందపడేసింది. దీంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. కాలుకు తీవ్ర గాయమై అధిక రక్త స్రావం జరగడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో కూరగాయలు అమ్మే వారిపై, పండ్ల దుకాణాలు, కిరాణా దుకాణాలపై రోజు రోజుకు దాడులకు పాల్పడుతున్నాయి. కోతుల బెడద తీవ్రమవుతున్న క్రమంలో గ్రామ అధికారులపై యువకులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో విచ్చల విడిగా ఇళ్లలోకి దూరి వస్తువులను ధ్వంసం చేస్తూ తినుబండరాలనఉ ఎత్తుకెళ్తూ కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి కోతుల బెడదా నుంచి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## కోతులను అరికట్టి సమస్యను పరిష్కరించాలి :

-బోర రమేష్, కిరాణా దుకాణ యజమాని

మండల కేంద్రంలో కోతులు విచ్చల విడిగా సంచరిస్తు దాడులకు పాల్పడుతున్నాయి. కిరాణా దుకాణాలలోకి దూరి తినుబండరాలను ఎత్తుకెళ్తున్నాయి. అధికారులు స్పందించి కోతులను అరికట్టాలని కోరుతున్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శనివారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఛైర్మెన్ లింబాద్రి, నిజామాబాద్ మేయర్ నీతూ కిరణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరిని ఆలయ మర్యాదలతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శాలువతో సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరివెంట స్థానిక ట్రిపుల్ ఐటీ వీసీ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్, నాయకులు తదితరులు ఉన్నారు.

## ధని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా వెల్ బేబి షో

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని ధని గ్రామంలో శనివారం రోజున అంగన్‌వాడీ సెంటర్ 1,2 కేంద్రాలలో ఘనంగా వెల్ బేబి షో కార్యక్రమంను గ్రామ సర్పంచ్ లక్ష్మి, చిన్నయ్య అధ్యక్షతన ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్‌బేబి షోలో వయస్సు తగిన బరువు, ఎత్తు ఉన్న పిల్లలు అలాగే వ్యాధి నిరోధక టీకాలు రోజు సెంటర్‌కొచ్చి సేవలను తీసుకునే తల్లులకు గ్రామ సర్పంచ్ అభినందనలు తెలిపారు. చిరుధాన్యాలు ప్రాముఖ్యతను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయగౌరీ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, రమాదేవి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నేడు వీర హనుమాన్ విజయయాత్ర

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని దేవరకోట దేవస్థానం నుంచి వీరహనుమాన్ విజయయాత్ర నిర్వహించడం జరుగుతుందని వీహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు పతికె రాజేంధర్, భజరంగ్‌దళ్ జిల్లా ప్రముఖ్ మహరం కపిల్‌లు శనివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. వీర హనుమాన్ విజయయాత్రను ఆదివారం ఉదయం 10 గంటలకు దేవరకోట దేవస్థానం నుంచి బయలుదేరునని తెలిపారు. హిందూ బంధువులు, హనుమాన్ మాలధారణ స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రధానిమోడీ పథకాలను ప్రజలకు చేరవేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లక్ష్మి సంతోషి అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో శనివారం రోజు మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ముందు వరుసలో ఉండాలని, ప్రధాని మోడీ మహిళలు పెద్దపీట వేస్తూ స్త్రీనిధి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని వైద్య, బీజేపీ జిల్లా ఉప అధ్యక్షులు అలివేలు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల, స్రవంతి, ఉపాధ్యక్షులు భూలక్ష్మి, శ్రీలత, అలివేలు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే గురుకుల విద్యాలయాల లక్ష్యం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ పనిచేస్తుందని నిర్మల్, పోచంపాడ్ గురుకుల జూనియర్ కళాశాలల గురుకుల ప్రిన్సిపాల్‌లు నీరగంగాశంకర్, ముధుల్కర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ బాలికల జూనియర్ కళాశాలలో ఎంసెట్ వేసవి శిక్షణ తరగతులను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎంపిసి, బైపిసి విద్యార్థినిలకు ఎంసెట్ ఉచిత శిక్షణను ఇస్తున్నామని తెలిపారు.

నిర్మల్ వార్త

## రబీంద్రలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ట్రైనర్ శ్రీనివాస్ విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. అమ్మ నాన్నల ఆశయాలను నెరవేర్చాలని, పుస్తకాలతో స్నేహం చేయాలని, పుస్తకం హస్తభూషణం అని అన్నారు. పుస్తకాలు చదవడానికి అలవాటు పడాలని అన్నారు. పుస్తక పఠనం వల్ల అనుకున్న లక్ష్యాలనఉ నెరవేర్చుకోవాలని అన్నారు. గురువులను గౌరవించాలని గురువులు చెప్పే ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా వినాలని అన్నారు. ఇందులో 6,7,8,9 తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ మోటివేషన్ క్లాసులు విద్యార్థులకు చాలా ఉపయోగకరమని, విద్యార్థులు అందరూ శ్రీనివాస్‌సార్ చెప్పిన మాటలను, అక్షరాలను ఆచరించాలని, అవి భావి జీవితానికి బాటలు వేస్తుందని అన్నారు. అనంతరం శ్రీనివాస్‌ను పాఠశాల ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. ఇందులో కరస్పాండెంట్ రాజేంధర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మెన్ భీమ్రావు దేశాయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 4న జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్ల పరిశీలన

సారంగాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని స్వర్ణ గ్రామంలో ఈనెల 4వ తేదిన మంగళవారం రోజున రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులు శనివారం పరిశీలించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, మండల ఇంచార్జి మురళీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు కోరారు. ఈ కార్యక్రమంలో పిఏ శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి చైర్మెన్ రామన్న, మాజీ మార్కెట్ చైర్మెన్ రవీంధర్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ మాణిక్‌రెడ్డి, కొత్తింటి మల్లేష్, ఆది, ఉట్ల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మొల్లమాంబ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 2వ తేదిన మొల్లమాంబ విగ్రహావిష్కరణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నఉంచి తరలిరావాలని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి బుచ్చన్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు బైక్‌ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం 11 గంటలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి విగ్రహం ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు.

# ఉద్యోగుల రక్షణ, సంక్షేమానికి ప్రాధాన్యం

**-సింగరేణి డైరెక్టర్(ఫైనాన్స్, పా) ఎన్.బలరాం**

**-బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత**

నస్పూర్, ప్రభాతవార్త



ఉద్యోగుల రక్షణ, సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం అధిక ప్రాధాన్యత ఇస్తుందని సింగరేణి డైరెక్టర్(ఫైనాన్స్,పా) ఎన్.బలరాం అన్నారు. శనివారం ఆర్కే5 గనిపై జరిగిన కార్యక్రమంలో వరదల సమయంలో రెస్క్యూ ఆపరేషన్‌లో మృతి చెందిన అంబాల రాము కుటుంబ సభ్యులకు 78లక్షలు, చెలుక సతీష్ కుటుంబ సభ్యులకు 32లక్షలు, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అచ్చె మొగిలి కుటుంబ సభ్యులకు 5లక్షల చెక్కులు శాలరీ అకౌంట్ ఉన్న బ్యాంకుల నుంచి ప్రమాద భీమా రూపంలో లభించే చెక్కులు అందించి మాట్లాడుతూ భీమా ద్వారా అభించే డబ్బుల ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థికంగా కొంత మేరకు వెసలుబాటు కలుగుతుందని అన్నారు. ప్రమాదాలు జరగకుండా అధికారులు, ఉద్యోగులు తగు జాగ్రత్తలు వహిస్తూ, విధులు నిర్వర్తిస్తూ ప్రమాద రహిత సింగరేణికి కృషి చేయలన్నారు. శ్రీరాంపూర్ ఏరియా వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులో కొనసాగించాలన్నారు.

**-పర్యావరణ పరిరక్షణలో సింగరేణి...**

పర్యావరణ పరిరక్షణలో సింగరేణి ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. జీవావరణ వ్యవస్థలో మొక్కల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి సంవత్సం హరితహరంలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 50లక్షల మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఆర్కే 5గని ప్రాంగణంలో 2021వ సంవత్సరంలో తాను స్వయంగా సుమారు 2వేల మొక్కలు నాటి ఏర్పాటు చేసిన బలరాం పరిశీలించారు. తాను నాటిన మొక్కలు చెట్లుగా ఎదగడం చూసి మురిసిపోతూ వాటితో ఫోటోలు దిగి అధికారులను అభినందించారు. సామాజిక బాధ్యతగా భావితరాలకు కాలుష్యం లేని పర్యావరణం అందించడం కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. గతంలో వేసవి కాలం రామగుండం, గోదావరిఖని ఇతర సింగరేణి ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యేవని, కానీ ఇప్పుడు సింగరేణి సంస్థ పచ్చదనం పెంపుకు తీసుకుంటున్న చర్యలతో వేసవిలో దాదాపు 45 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జియం సంజీవ రెడ్డి, టిబిజికేఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గ్రూప్ ఎజేంట్ ఏవి రెడ్డి, ఎస్వోటు జియం త్యాగరాజు, ఎస్సార్పీ ఓసిపి పిఓ పురుషోత్తమ రెడ్డి, డిజియం(పర్సనల్) అరవింద రావు, గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, పిట్ సెక్రటరీలు మహేందర్ రెడ్డి, సత్యానారయణ, యూనియన్ బ్యాంక్ అధికారులు, ఆర్కే 5గని ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈలో జిల్లా స్థాయి నైబర్హుడ్ యూత్ పార్లమెంట్

బెల్లంపల్లి, ప్రభాతవార్త




నెహ్రూ యువ కేంద్రం యువజన సర్వీసులు, క్రీడాల మంత్రిత్వశాఖ ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో బెల్లంపలిల్లఓని తెలంగాణ సాంఘికా సంక్షేమ పాఠశాల బాలురు(సిఓఈ)లో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులు, యువకులకు జిల్లా స్థాయి నైబర్హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి సుశీల్ బాద్ ఎస్ డబ్ల్యూ ఆర్ఈఐ, ప్రిన్సిపాల్ ఐనాల సైదులు డిగ్రీ కళాశాల లెక్చరర్ సోషల్ వర్కర్ గజల్లి మోహన్, అధ్యాపకులు రవి, రజేందర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది యువవత, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుశీల్ బాద్ మాట్లాడుతూ, ఎన్‌వైకె ఆధ్వర్యంలో ప్రస్తుత 2022-23 విద్యాసంవత్సరానికి గాను ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి నైబర్హుడ్ పార్లమెంట కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్‌లలో నిర్వహించామని శనివారం మంచిర్యాల జిల్లాలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జి20 శిఖారాగ్ర సమావేశానికి అధ్యక్షత వహించే అవకాశం భారత దేశానికి వచ్చిందని దినిలో భాగంగా ప్రధానమంత్రి మోడి నాయకత్వంలో నూఢిల్లీలో 2023 సెప్టెంబర్ 09,10 తేదిలలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా ఈ సమావేశంలో చర్చించే అంశాల పై యువతకు అవగాహన కల్పించడం కొరకు యూత్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. యువత దేశాభివృద్ధిలో కీలకమని యువత అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఎన్‌వైకె ఆధ్వర్యంలో జాతీయ సమాక్యత శిబిరాలు యువజన క్రీడా కార్యక్రమాలు శ్రమధాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

**-అందరికి సంకల్పం ఉండాలి**

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు మాట్లాడుతూ దేశం అంటే మట్టి కాదోమ్, దేశం అంటే మనుషులోయ్ అన్నారు గురజాడ మరి మనుషులం మనకు చైతన్యం మానవత్వం సమాజం పట్ల దేశం పట్ల అవగాహన అభివృద్ధి చెందాలని సంకల్పం ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు, యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. మన కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి అనేక మెడల్స్ సాధించారని తెలిపారు. అనేక మందికి మెడిసిన్, ఇంజనీర్లలో ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు వచ్చాయమని తెలిపారు. అదేవిధంగా ఇతర విద్యార్థులు కూడా మిగతా విద్యార్థులు కూడా సాధించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల లెక్చరర్, సోషల్ వర్కర్ గజల్లి మోహన్ మాట్లాడుతూ యువజన శాఖ మంత్రిత్వ శాఖ ఈ సంవత్సరం వై20 పేరుతో యువజనులలో చైతన్యం తెవడానికి ప్రాపంచిక దృక్పథం (గ్లోబల్ ప్రోస్పెక్టివ్) అనే థీమ్ తీసుకుందని తెలిపారు. యువత ఆలోచనలు ప్రాపంచిక దృక్పతంతో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం యూత్ పార్టమెంట్ నిర్వహించారు. దీనిలో ఆన్‌లైన్ ఎడ్యూకేషన్ పై డిబెట్ నిర్వహించి అందరూ పాల్గొన్నారు. అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆర్.ఎస్ 9 సెక్యూరిటీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి

**-పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి**

**-ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా ఆర్టీసీ సిఐకి అసిస్టెంట్ కమిషనర్‌కి వినతి పత్రం**

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

మంచిర్యాల, ప్రభాతవార్త



సీఐటియూ ఆధ్వరనయంలో ఆర్టీసీ కార్గో బుకింగ్ అవుట్సోర్సింగన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టిఎస్ ఆర్టీసి డిపో ఎదుట ధర్నా, అసిస్టెంటన లేబర్ కమీషనర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజితన కుమార్ సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో, బుకింగన సెంటర్లో 2022 జూన్ నెలలో ఆర్ఎస్ 9 ప్రైవేట్ సెక్యూరిటి ఏజున్సీ ద్వారా నిరుద్యోగులనఎ ఉద్యోగాలు పెట్టిస్తానని వాళ్ల దగ్గర నుంచి రూ.15వేల నుండి 40,000 వరకు తీసుకొని ఉద్యోగాలు పెట్టించి 7నెలలె గడిచిన వేతనాలు ఇవ్వబం లేదు. పీఫ్, ఈఎస్ఐ కట్ చేయడం లేదు. పెండింగ్ వేతనాలు అడిగితే సదరు ఏజేన్సీ కాంట్రాక్టర్ కార్మికులను తొలగిస్తానని బెదిరింపుకు పాల్పడుతున్నాడు. కావున పెండింగ్ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న సదరు ఏజేన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. పై అధికారులు స్పందించి పెండింగన వేతనాలను పిఎఫ్, పిఎస్ఐ కటింగ్ చేయాలని లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పున్నం సాయి, రేవంత్, వేణు, రవీందర్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**-ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నరేష్ కుమార్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మంచిర్యాల పట్టణ కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద హెల్మెట్ , ట్రాఫిక్ రూల్స్ పై వాహానదారులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ సిఐ నరేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ వారితో కలిసి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు"సేవ్ లైఫ్ అనే నినాదంతో టీ షర్ట్స్, హెల్మెట్ ధరించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు పిల్లలతో గులాబి పువ్వు ఇప్పించి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కె.నరేష్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లరాదని తెలిపారు. ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద, సిగ్నల్స్ వద్ద నిబంధనలను అతిక్రమించరాదన్నారు. మితిమీరిన వేగంతో వాహనం నడిపేవారిపై చట్టపరగా జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. సీటుబెల్టు ధరించి కారు నడపాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహానాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ఆయన తెలిపారు.

## కేకే పై గనిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్ పా

మందమర్రి, ప్రభాతవార్త



శనివారం మందమర్రి ఏరియాలోని కేకే5 గనిని సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ పా సందర్శించడం జరిగింది. గనిపై తన పేరున ఏర్పాటు చేసిన బలరాం వనంను సందర్శించి మూడు సంవత్సరాల క్రితం తాను నాటిన మొక్కలు ఈ రోజు పండ్లు కాయడం ఎంతో ఆనందంగా ఉందని పర్యావరణంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఉద్యగి విధిగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం బాధనయతగా భావించాలని సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ పా బలరాం తెలిపారు. ఈ వనసంరక్షణకు గని అధికారులు ఉద్యోగులు తీసుకుంటున్న చర్యలు అభినందనాయమన్నారు. పశు పక్షాదులు ఆకలిని తీర్చేందుకు ఇలాంటి ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశామన్నారు. సింగరేణి యాజమాన్యం పర్యావరణనికి పెద్దపీట వేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తెలంగాణకు హరితహారన్ని తమ సి అండ్ ఎండి శ్రీధర్ ఆదేశాల మేరకు కోట్ల మొక్కలను సింగరేణి వ్యాప్తంగా నాటడం జరిగిందని తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణకు తగు విధంగా చర్యలు తీసుకోవడం వల్లనే సింగరేణి ప్రాంతాలు పచ్చతోరణాలుగా మారాయని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా 100 సంవత్సరాలు జీవించాలంటే వారి జీవనశైలితో పాటు పర్యావరణం కూడా ప్రధానమని దీనిని దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తే చాలని అన్నారు. మొక్కలే మనిషి జీవనానికి జీవనాధారం అనే సూత్రాన్ని విస్మరించకుండా ముంఉకు సాగితే పర్యావరణ సమత్యులతంగా ఉంటుందని తెలిపారు. అటు బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత మరోవైపు మొక్కల పెంపకంలో కూడా సింగరేణి సమస్త కారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జియం. సంజీవ రెడ్డి, మందమర్రి ఏరియా ఏఎస్ఓ ఓదేలు కేకే 5మైన్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ భూ శంకరయ్య, రక్షణ అధికారి శ్రీకాంత్, సంక్షేమ అధికారి కార్తిక్, ఇంజనీర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పది పరీక్షలకు సన్నద్ధం...

**- ఈనెల 3 నుండి పరీక్షలు ప్రారంభం**
**-పది జీపీఏ సాధించడమే లక్ష్యం**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:*



విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు పదో తరగతి తొలిమెట్టు. పదో తరగతి విద్యార్థులు చూపే ప్రతిభ ఆధారంగానే వారు ఎంచుకున్న లక్ష్యం వైపు సులభంగా చేరుకోగలుగుతారు. పదో తరగతి పరీక్షలు ఈనెల 3 నుండి ప్రారంభం కానున్నాయి. దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యార్థులను తీర్చిదిద్ది పరీక్షలకు సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సత్తా చాటుతారని ఉపాధ్యాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

పరీక్షలకు ముందు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, ముఖ్యంగా పిల్లలను టీవీలకు, స్మార్ట్‌ఫోన్లకు దూరంగా ఉండాలి. పిల్లలు పూర్తి సమయం చదువుపైనే కుండా కాస్త సమయం విశ్రాంతి తీసుకుంటే మంచిది. ప్రాణాయామం, యోగా వల్ల మానసికోల్లాసం వారితో మరింత ఉత్సాహం నింపుతుంది. ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న పిల్లలకు బయటి తిండ్లు, హోటల్ ఫుడ్ దూరంగా ఉండాలి. బయట పదార్థాల వల్ల అసలే వేసవికావడంతో డీహైడ్రేషన్ అయ్యే ప్రమాదముంది. పిల్లలు పరీక్షలకు సిద్ధమయ్యే రోజుల్లో వారిని తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలి. 10/10 జీపీఏ సాధించాలి, స్కూల్లో ఫస్ట్ రావాలని ఒత్తిడి చేయొద్దు. ఒత్తిడితో ఆందోళనకు గురయ్య ప్రమాదముంది. మంచి మార్కులతో పాస్ అవ్వాలంటూ పిల్లలతో పాజిటివ్‌గా మాట్లాడుతూ ఉండాలి.

**- భయం వీడితే విజయం...**

ప్రధానంగా ఏడాదంతా చదివింది. ఒక ఎత్తైతే పరీక్షల్లో భాగా రాయడం మరింత ప్రధానం. ఈ సమయం అత్యంత కీలకం. విద్యార్థులు ఒత్తిడికి గిరికావొద్దు. ఉదయం 4 నుండి 6 గంటల మధ్య పునశ్చరణ చేయాలని ఆ సమయంలో ప్రశాంతంగా ఉంయడడంతో చదివింది గుర్తుంటుందని నిపుణులు చేబుతున్నారు. అదే విధంగా నిత్యం అవసరమైనంత సమయం నిద్రకు కేటాయించాలి. ఎక్కువగా మేల్కొని చదివితే అనారోగ్యానికి గురవుతారు. చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్త పాటించాలి. ఎక్కువగా ఎండకు తిరగడం,గంటల తరబడి చదవడం,చికిన్ వంటి మాంసాహారం,రోడ్ల పక్కన చల్లని పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి. నీరు బాగా తాగాలి. గతంలో విద్యార్థులు నేర్చుకున్న. చదవిని పుస్తకాలు,మెటీరియల్, రాసుకున్న నోట్‌బుక్స్‌నే పునశ్చరణ చేయాలి. పరీక్షలంటే భయాన్ని వీడితేనే విజయం సొంతమవుతుందని గమనించాలి.

**- 10 జీపీఏ సాధిస్తాం : నాయికిని అమూల్య, పదో తరగతి విద్యార్థిని**



పదో తరగతి పరీక్షలకు ఇప్పటికే సిద్ధమయ్యా. ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తా. 10కి 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా చదువుతున్నా. మా తల్లిదం డ్రులకు, మా పాఠ శాలకు మంచి పేరు తీసుకొస్తా అనే నమ్మకం ఉంది. పరీక్షలంటే భయం లేదు. ఒత్తిడి లేకుండా పరీక్ష రస్తా.

**-చక్కగా బోధించారు : ఆదె సింధు, పదోతరగతి విద్యార్థిని**



ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ధీటుగా మా పాఠశాల నుంచి అత్యుత్తమ మార్కులు సాధిస్తాం. మా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చక్కగా బోధించారు. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేశారు. ఉపాధ్యాయులు మమ్మల్ని చక్కగా తీర్చిదిద్దారు. పరీక్షల తీరుతెన్నులు తెలిపి ధైర్యాన్ని నింపారు.

**వందశాతం ఉత్తీర్ణత సాధిస్తాం : సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీఎస్ఎస్ చింతగూడ**



మా పాఠశాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తారనే నమ్మకం ఉంది. వారికి అన్ని సౌకర్యాలతో విద్య ను అందించాం. మోటివేషన్ క్లాసులు నిర్వహించి పరీక్ష పట్ల భయాన్ని తొలగించాం.

## అంగన్వాడీ సెంటర్‌కు భూమిపూజ చేసిన జడ్పీ వైస్ చైర్మన్

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త:*



కాగజ్‌నగర్ మండలంలో అంగన్‌వాడీ సెంటర్‌కు శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, గ్రామ సర్పంచ్ బొమ్మెన పద్మ కిషన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, ఉప సర్పంచ్ సంపత్, మాజీ జడ్పీటిసి మౌల్కర్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జీ వాసుదేవ్, బీఆర్ఎస్‌నాయకులు రాజన్న, కొండయ్య, గుండయ్య, తిరుపతి, పెంటయ్య, సత్తయ్య, మల్లేష్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణి అభినందనీయం

**- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

*ఆసిఫాబాద్ ,ప్రభాతవార్త:*



రెబ్బెన మండలంలోని దేవర వినోద్ యువసేన ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే అంబలి పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు రకాల సేవలు పేద ప్రజలకు అందిస్తూ ప్రతీ ఒక్కరి మనసులో ప్రత్యేక స్తానం సంపాదించుకుంటున్న దేవర వినోద్ మరెన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, దేవర వినోద్ బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సౌందర్య ఆనంద్, జడ్పీటిసి వేముర్ల సంతోష్, సింగిల్ విండో చైర్మన్ సంజీవ్, స్తానిక సర్పంచ్ అహల్యదేవి, ఎంపిటిసి మదునయ్య, మండలంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి మార్కెట్ వేలం

*కెరమెరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాయినబాయి అధ్యక్షతన కెరమెరి మార్కెట్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఆరుగురు వ్యక్తులు డిపాజిట్లు పెట్టి వేలం పాటలో పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన రాథోడ్ గోపి అనే వ్యక్తి రూ. 2,65,500 రూపాయలకు వేలం పాట పాడి మార్కెట్‌ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిసార అహ్మద్ గ్రామపంచాయతీ కార్యదర్శి భీమయ్య, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త:*



సిర్పూర్ (టి) మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టింగా పాటు పడాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కలెక్టర్ హేమంత్ సహదేవరావు ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని అభివృద్ధి పనులపై నివేదికలు అందించాలని తెలిపారు. ఎంపిటిసి సోహెల్ మాట్లాడుతూ కలెక్టర్ మండల స్థాయి సమావేశం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరుకావడంతో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీరటి రేఖ ఎంపీపీ చునార్కర్ సువర్ణ, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నేవీలో ఉద్యోగం సాధించిన బోదంపల్లి యువకుడు

*కౌటాల,ప్రభాతవార్త:*



కౌటాల మండలంలోని బోదంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర నాగేష్ జయమ్మ దంపతుల పుత్రులు పవన్ నేవీలో శిక్షణ పూర్తి చేసి ఒరిస్సా రాష్ట్రంలో కొలువు సాధించాడు. పవన్ శనివారం తన సొంత గ్రామమైన బోదంపల్లి చేరుకోవడంతో కుటుంబీకులు, గ్రామవాసులు పెద్ద ఎత్తున చేరుకొని పవన్‌కు ఘన స్వాగతం పలికారు. మారుమూల ప్రాంతమైనప్పటికి ఉద్యోగం సాధించాలన్న తపన ఉంటే దేనినైనా సాధించవచ్చు అని పవన్ నిరూపించాడని గ్రామస్థులు అన్నారు. నేవిలో ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి ఎంతో పేరు తెచ్చాడని పవన్‌ని కొనియాడారు.

## సింగరేణి కార్మికుల పంపి వేళలు మార్చాలి

**- ఏఐటీయూసి ప్రధాన కార్యదదర్శి భోగే ఉపేందర్**

*ఆసిఫాబాద్ ,ప్రభాతవార్త:*



రోజు రోజుకి తీవ్రత అధికమవుతున్న తరుణంలో సింగరేణి కార్మికుల పని వేళలు మార్చాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదని ఆరోపించారు. రోజు రోజుకి పెరుగుతున్న ఎండ తీవ్రత వలన కార్మికులు వడదెబ్బకు, అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, వెంటనే పనివేళలు మార్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు యాజమాన్యం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కార్మికుల కుటుంబాలకు కూల్ మినరల్ వాటర్ సప్లై చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటియూసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్**

బోథ్, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ అన్నారు. మండలంలోని పిప్పల్‌ధరి గ్రామ పంచాయతీలో మండల సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు బాల్య నుంచే నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారం తల్లిదండ్రులు అందించాలని అన్నారు. ఏ సమస్య వచ్చిన చట్టానికి లోబడే పని చేయాలన్నారు. విద్యాహక్కు, బాల్యవివాహాలు, వరకట్న నిషేధం, మోటార్ వెహికల్, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రైతులు పండించే పంటలను అమ్మేటప్పుడు దళారీల చేతులలో మోసపోవద్దని, ఏదైనా వస్తువు కొన్నప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా గ్రామానికి విచ్చేసిన జడ్జిని సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధరరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాది కుమ్మరి విజయ్‌కుమార్, ఉప స్పంచ్ కోర్టు సూపరింటెండెంట్ శేఖర్‌రెడ్డి, పీసీ విజయ్, స్రవంతి, మహిళలు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**- రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న**

బోథ్, ప్రభాతవార్త:

మండలంలో గత వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలు,వడగండ్ల వానతో మొక్కజొన్న, నువ్వు పంట, దనియాలు, జొన్న పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు స్వరాజ్యవేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. శనివారం రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించారు. అనంతరం రైతుల వివరాలను సేకరించారు. మండలంలో టీవీటీపల్లె, సొనాల, చింతబోరి గ్రామాల్లో దాదాపుగా ఏడు ఎకరాల వరకు, జిల్లాలో మూడు వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందన్నారు. గత 2020 నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్, యాసంగి పంటల బీమా పథకాన్ని ఎత్తివేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఏ పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి పది వేల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడంతో, వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేయడం వల్ల వ్యవసాయ శాఖ వారు చెబుతున్న మాట ప్రకారంగా ఇప్పటికైనా క్లస్టర్ వారీగా రైతుల వివరాల ప్రకారంగా సర్వే చేఇస



పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు రామాయి శంకర్, సదానందం, పోతన్న, డీఎస్పీ బోథ్ మండల అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

## సెంట్‌పాల్ ఉట్నూర్ గుర్తింపును రద్దు చేయాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:

సెంట్‌పాల్ ఉట్నూర్ గుర్తింపును రద్దు చేయాలని శనివారం టీజీవీపీ నాయకులు ఇచ్చోడ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద సెంట్‌పాల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా టీజీవీపీ సీనియర్ నాయకులు అవునూరి శ్రీనివాస్ మాట్లాడారు. ఉట్నూర్ మండలంలోని సెంట్‌పాల్ పాల్ శుక్రవారం జరిగిన 6వ తరగతి అభినవ్ అనే విద్యార్థి హనుమాన్ మాల ధరించి మా స్కూల్‌కు రావడం ఏమిటని ప్రశ్నించారని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ఒక్కసారి కాకుండా ఇది రెండవ సారి మిషనరీ స్కూల్స్ తీరు జిల్లా యంత్రాంగం స్పందించి గుర్తింపును వెంటన రద్దు చేయాలని టీజీవీపీ తరపున డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బోథ్ కో కన్వీనర్ ఉల్లెంగుల సతీష్, నారాయణ, విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలి

బోథ్, ప్రభాతవార్త:



యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఆదిలాబాద్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆపరేషన్స్ రాములు నాయక్ అన్నారు. మండలంలోని పొచ్చెర గ్రామంలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామస్తులకు డయల్ 100 ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. యువతకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ, ఎస్సై పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచ్ మల్లేష్, మాజీ సర్పంచ్ దివాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజనులకు తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించాలి

**-ఖానాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పురంక బాపురావ్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండలంలో జాలంతండా–కొలాంగూడలో నివహిస్తున్న ఆదిమ కొలాం గిరిజనులకు తాగునీరు, గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు పుర్కా బాపురావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఇంద్ర వెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జాలంతండా– కొలాంగూడ గ్రా మంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరారు. తదనంతరం పుర్కా బాపరావు మాట్లాడారు. ఏండ్లు గడస్తున్నా ఏజెన్సీలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో సమస్యలు అనేకం ఉన్నాయని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఆదివాసీల సంక్షేమం కోసం ఏర్పడిన ఐటీడీఏ సైతం సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వెంటనే కొలాంగూడ గిరిజనులకు తాగునీరు అందించి, గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొలాంగూడ గ్రామ పటేల్ కుమ్ర ముత్తు పటేల్, ఆదివాసీ నాయకులు పెందూర్ రఘునాథ్, నాగపూర్ సర్పంచ్ జాదవ్ సునీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సిరాజోద్దీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జైనథ్ సర్పంచ్ దేవన్న**

జైనథ్, ప్రభాతవార్త:



జిల్లాలో ఏప్రిల్‌లో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి ప్రథమ స్థానంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జైనథ్ గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న అన్నారు. శనివారం మండల కేంద్రమైన జైనథ్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అల్లూరి దయానంద్‌రెడ్డి పదో తరగతికి సంబంధించిన 135 మంది విద్యార్థులకు తమ వంతు సహకారంగా పరీక్షల ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ లస్మన్న, ఎంపీటీసీ సుదర్శన్, ఎస్ఎంసీ చైర్మన్ ఆర్ వెంకన్న, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

జైనథ్,ప్రభాతవార్త:



మండలంలోని బాలాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో చిరుధాన్యాలపై శనివారం బాలాపూర్ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు సునంద అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ వినోద్ మాట్లాడారు. బాల బాలికల పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల బరువు, ఎత్తులను చూశారు. ఈకార్యక్రమంలో బాలాపూర్ గ్రామ సర్పంచ్ జక్కుల వినోద్, పంచాయతీ సెక్రటరీ విజయ్, ఏఎన్ఎం సుమన్‌బాయ్, అయామ్మ కృష్ణబాయ్, విలేజ్ సభ్యులు పూజ, సుజాత, సరిత, సంధ్య,గర్భిణులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకం చెక్కులు అందజేత

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల మరణించిన ఇద్దరు రైతులకు సంబంధించిన రైతు బీమా పథకం కింద డబ్బులను వారి నామినీలు అయిన పెందూర్ ఎత్మబాయి, కుమ్ర జారుబాయిలకు ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్‌నాయక్ ఆదేశాల మేరకు ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్ర జైవంత్, సర్పంచ్ పంద్ర లత పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్ర రైతులకు రైతు బీమా ద్వారా మరణించిన కుటుంబాలకు రూ.5లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. రైతు కుటుంబాలోలన కుటుంబపెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు చేపట్టిన గొప్ప కార్యక్రమం రైతుబీమా అని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తొడసం ఘన్ షావ్, ఆడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో వెల్ బేబీ షో కార్యక్రమం

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కూర గ్రామంలో వెల్ బేబీ షో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పిల్లల బరువును, ఎత్తును అన్నింటి గ్రీన్‌లో ఉన్నందు పిల్లలకు బహుమతి ఇవ్వడం జరిగింది. అన్నింటిలో హెల్తీగా ఉన్నారని ఏఎన్ఎం వెంకటమ్మ చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డి లత, ఉప సర్పంచ్ గంగయ్య, అంగన్‌వాడీ టీచర్ నరసమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

# భూములు అమ్మడం అంటే తెలంగాణను అమ్మడమే

మొదటి పేజి తరువాయి...

ఆస్తులు సృష్టించి ఆదాయం ప్రజలకు పంచడమే ఆభివృద్ధి అవుతుందని ఆయన అన్నారు.

### -టిఎస్‌పిఎస్ పై భారత రాష్ట్రపతి చర్యలు తీసుకోవాలి

టిఎస్‌పిఎస్ అనేది స్వతంత్ర ప్రతిపత్తికలిగిన వ్యవస్థ అని పేపర్ లీకేజీ వ్యవహారంలో భారత రాష్ట్రపతి కలగచేసుకోని టిఎస్‌పిఎస్‌ని రద్దు చేయాలని అన్నారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన పెద్దలపై సమగ్ర విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇంటింటికి ఉద్యోగం అన్న ముఖ్యమంత్రి కేసిఆర్ ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని కనీసం నిరుద్యోగ భృతి ఇస్తానన్న హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణలో ప్రతి నిరుద్యోగానికి నాలుగు సంవత్సరాల క్రితం నుండి లెక్క కట్టి నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశాడు. నిరుద్యోగ భృతి వ్వకుంటే కేసిఆర్ యువతను మోసం చేసినట్లేనని అన్నారు.

### అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంది..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని మోసం చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలందరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ హయంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు వ్యవసాయానికి నీళ్లు అందిస్తుంటే కేసిఆర్ కమిషన్ల కోసం ప్రాజెక్టులు నిర్మించి ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడ్డాడని విమర్శించారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య పరిష్కారం కావాల్సి ఉందని అన్నారు. దీనిని పరిష్కరించకుండా అడవులపై ఆదివాసి గిరిజనులకు హక్కు లేదని కేసిఆర్ అనడం సరికాదన్నారు. దళిద బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, మిషన్ భగీరథ, తాగునీరు తను పర్యటిస్తున్న ప్రాంతాల్లో ఏ ఒక్కరికి అందలేదన్నారు. 42వేల కోట్ల రూపాలతో మిషన్ భగీరథ తెచ్చి ప్రజలకు త్రాగు నీరు అందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజల సమస్యలు పరిశీలించుకుంటూ అభివృద్ధి సంక్షేమ దిశగా తెలంగాణను ముందుకు తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సకల జనుల కల సాకారం అయ్యే విధంగా కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలి

### - కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:*



పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు అన్నారు. కమ్యూనిటి పోలిసింగ్‌లో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ ఆద్వర్యంలో రూరల్ సీఐ నాగరాజు విలేజ్ నెం. 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సమాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం సాధిస్తారని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కమ్యూనిటి పోలిసింగ్‌లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో తమ వంతుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, ఫ్యాడ్‌లు, కంపాక్స్ బాక్స్, బాల్ పెన్నులు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నయీం, పోచయ్యలు ఉన్నారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని 10వ వార్డులోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కల్గి ఉండాలని, ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవం సందర్భంగా పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ విజయ రాము, పీఆర్‌టియూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఎనగంటి భిక్షపతి, రాజ్‌కమలాకర్, రామరాజు, శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి

*జైనూర్,ప్రభాతవార్త :*



తాపీ మేస్త్రీల సమస్యలు జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన తాపీ మేస్త్రీల సమావేశానికి హాజరయ్యారు. దశాబ్దాలుగా తాపీ మేస్త్రీల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, కనీసం తాపి మేస్త్రీలకు సమావేశాలు నిర్వహించేందుకు స్థలం, భవనం లేదని, తాపీ మేస్త్రీలు తెలుపగా సమస్య జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఇంతియాజ్ లాలా చెప్పారు. ఈ సమావేశంలో నాయకుడు అంబాజిరావు, మండే సతీష్, తాపి మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడు షేక్ మౌలా, ఉపాధ్యాక్షులు దయానంద్, ప్రకాష్, రవి, ప్రధాన కార్యదర్శి శివానంద్, కార్యదర్శి సయ్యద్ రఫీక్, కోశాధికారి ఆత్రం మహేందర్, సలహాదారులు షేక్ చాంద్, బాపురావు , చంద్రమౌళి, సభ్యులు షేక్ హసన్, పత్రు,దుర్గయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

### - ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్

*వాంకిడి ,ప్రభాతవార్త :*




వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలంలోని పదో తరగతి చదువుతున్న 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు వాంకిడి పోలీస్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి ఫ్యాడ్స్,కంపాక్స్ బాక్స్,పెన్నులను డీఎస్పి శ్రీనివాస్, వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ చేతుల మీదుగా అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా డీఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన జరిగే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని పట్టుదలతో తమ లక్ష్యాన్ని ఎంచుకోవాలని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోనే వాంకిడి మండలంను ప్రథమ స్థానంలో నివాలని కోరారు. పరీక్షల సమయం దగ్గర పడేకొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన వీడి ఆత్మ విశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డీఎస్పి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏ పోటీ పరీక్షలకైనా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్, కొండా లక్ష్మణ్ బాపూజి ట్రస్ట్‌చైర్మన్ గాదే అనినాష్, ఎంఈఓ మనుకుమార్, ఉపాధ్యాయులు చైతన్య, ఉషన్న,సీఆర్‌పి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## పోషక మిల్లెట్లపై అవగాహన

*కౌటాల ,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ఐకేపి భవనంలో పోషక మిల్లెట్లపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సఖిరా బేగం శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణిలు, కిశోర బాలికలలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణిలు ప్రతినెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. కిశోర బాలికలకు అంగన్వాడీ కేంద్రంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జిజాబాయి, సుజాత, అనిత, ఆర్ జిజాబాయి, విజయ, సరోజ, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

### - ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్

*జైనథ్,ప్రభాతవార్త:*

మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రతి ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన జైనథ్ గ్రామంలోని రైతు వేదికలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వీఏఓలు, ఐకేపీ సీసీలు, గ్రామ కార్యదర్శులకు డీఆర్‌డీఏ ఆదిలాబాద్ ద్వారా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. దీంతో పాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలలు అంగన్‌వాడ కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కల్పించాలని ఆదేశించారు. మూడు రోజులు జరిగే శిక్షణలో ప్రతి గ్రామ ప్రజలకు వివరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గజాననరావు, ఎంపీఓ వెంకటరాజు, జైనథ్ సర్పంచ్ డి దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, స్వచ్ఛభారత్ జిల్లా కో ఆర్డినేటర్ జాదవ్ సంపత్, సందీప్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరవ బౌద్ధ మహాసభను విజయవంతం చేయండి

*బోథ్, ప్రభాతవార్త:*

మండలంలోని సొనాల గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఇచ్చోడ మండలంలోని జామిడి గ్రామంలో ఏప్రిల్ 9న జరిగే 6వ బౌద్ధ మహాసభలను సంబంధించిన కరపత్రాలను బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు పాటిల్ అమృత్‌రావు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జామిడిలో జరిగే బౌద్ధ మహాసభలకు బౌద్ధులు, దళితులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బౌద్ధ జాగరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో వీసీ, డైరెక్టర్లకు సన్మానం

*ముధోల్, ప్రభాతవార్త :*



ఆర్జీయూకేటీ బాసరలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఔట సోర్సింగ్ సిబ్బంది యూనివర్సిటి వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్‌కు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన 30 శాతం పీఆర్సీ జీవోను అమలు చేసి, రఎండవ విడత బకాయిలను చెల్లించినందుకు గాను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వీసీ వెంకటరమణ మాట్లాడుతూ చిరుస్థాయి ఉద్యోగం నడుంచి ఉన్నతస్థాయి ఉద్యోగి క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సహకారం అందిస్తామని తెలిపారు. అందరి సహకారంతో విశ్వవిద్యాలయంను ప్రగతిపథంలో తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

# మహనీయుల జీవితాలు మనకు ఆదర్శనీయం

### .. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



మహనీయుల జీవితాలు మనకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఈనెల 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14వ తేదీన అంబేద్కర్ జయంతిలను పురస్కరించుకొని వేడుకల నిర్వమణపై జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీవో రాజేశ్వర్‌తో కలిసి జిల్లా అధికారులు, సంఘ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఆల్ల కలెక్టర్ మాట్లాడుతూ వమనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, వారు చూపిన మార్గం ఆచరించి సన్మార్గంలో నడవాలని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించడం సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాలను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, సంఘ నాయకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్‌లో, కాగజ్‌నగర్ పట్టణంలో వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి సజీవన్, ఎస్సి,ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులు రేగుంట కేశవరావు, గంగుబాయి, సంఘ నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రం అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన చదువును అందిస్తున్నామని ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేజోగురామన్న అన్నారు. శనివారం జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్స వానికి హాజరై అధికారులు, నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ రాచర్ల నారాయణ, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమణ, గ్రామ సర్పంచ్ బొల్లి గంగన్నలతో పాటు దీపాయిగూడ గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబలి పంపిణి అభినందనీయం

### ... ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

ఆసిఫాబాద్ ,ప్రభాతవార్త:



రెబ్బెన మండలంలోని దేవర వినోద్ యువసేన ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే అంబలి పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు రకాల సేవలు పేద ప్రజలకు అందిస్తూ ప్రతీ ఒక్కరి మనసులో ప్రత్యేక స్తానం సంపాదించుకుంటున్న దేవర వినోద్ మరెన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, దేవర వినోద్ బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సౌందర్య ఆనంద్, జడ్పీటిసి వేముర్ల సంతోష్, సింగిల్ విండో చైర్మన్ సంజీవ్, స్తానిక సర్పంచ్ అహల్యదేవి, ఎంపిటిసి మదునయ్య, మండలంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆహారభద్రతా బియ్యం అర్హులైన ప్రతీ లబ్దిదారుడికి అందాలి

### ... జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



జాతీయ ఆహార భద్రత పథకం కింద రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్న బియ్యం అర్హులైన ప్రతీ లబ్దిదారుడికి అందేలా విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా జిల్లా పౌరసరఫరాల శాఖ ఇంచార్జి అధికారి తారామణితో కలిసి రేషన్ డీలర్లు, జీసీసీ సేల్స్ మేన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆహారభద్రత పథకం కింద చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం, సరుకులు అర్హులైన ప్రతీ లబ్దిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ పోర్టబిలిటి షాపులు, ఆన్‌లైన్ సౌకర్యం లేని రేషన్ షాపుల డీలర్లు అర్థత గల ప్రతీ లబ్దిదారుడికి పంపిణి చేయాలని, ప్రతీ డీలర్ బ్యాక్‌లాగ్ సరుకుల వివరాలు వెంటనే సంబంధిత అధికారులకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రేషన్ డీలర్లు, జీసీసీ సేల్స్‌మేన్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్నిధానానికి రూ.3.50లక్షలు మంజూరు

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని అయ్యప్ప సన్నిధానానికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఏసీడీపీ నిధుల నుంచి రూ.3.50 లక్షలు మంజూరు చేసినట్లు స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్ తెలిపారు. సన్నిధానంలో హనుమాన్ దీక్షాస్వాములను కలిసి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల తెలంగాణ సర్కారు ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ఉందని, ప్రజలకు సౌకర్యాలపై కేసీఆర్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తూ పనులను సకాలంలో పూర్తి చేస్తుందన్నారు. సన్నిధానంలో సౌకర్యాల కల్పనపై తమ దృష్టి ఎల్ల వేళలా ఉంటుందని, ఈనిధుల మంజూరు పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ సన్నిధానానికి ఫ్యాన్‌లను అందజేశారు.

## నాక్ శిక్షణ కార్యక్రమంలో కిడ్స్ పంపిణీ

భైంసారూరల్, ప్రభాతవార్త :



భైంసా మండలంలోని దేగాం గ్రామంలో ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజు కిడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దేగాం గ్రామంలోని భవన నిర్మాణ కార్మికులకు మేస్త్రీ, ఎలక్ట్రానిక్ హెల్మెట్స్, పన్నులు ఇవ్వడం జరిగింది. 15 రోజులు 300 రూపాయల చొప్పున శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పొందిన వారికి ప్రభుత్వం నఉంచఇ సర్టిఫికెట్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవత్ రమేష్ నిర్మల్ ఇంచార్జి శిక్షకుడు, వి.లక్ష్మణ్ గ్రామ సర్పంచ్, బొబ్బిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముధోల్‌లో పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలో సోమవారం నుంచి జరుగబోయే పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం తహసిల్దార్ తుకారాం సందర్శించారు. ఈ సందర్భంగా రబీంద్రా పాఠశాల పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకుని కేంద్రాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉన్నందున కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా తిరగరాదని అన్నారు. ఇందులో సంబంధిత అధికారులు, పాఠశాల ప్రిన్సిపఆల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ యాక్టు 30 అమలు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొంది ంచేందుకు ఏప్రిల్ 30 వరకు జిల్లా అంతా 30 పోలీస్ యాక్టు 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 యాక్టు 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పో లీస్ ఉన్నత అధికారుల నుండి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరింగుపులు, ధర్నాలు జరుపరాదు. నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చికాకు కలిగించేందుకు దారితీసి పబ్లిక్ మీటింగ్‌లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం, రాళ్లను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం, లౌడ్‌స్పికర్‌లు, డీజేలు వంటివికూడా ఈ సమయంలో నిషేధము, నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్టు 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

కెరమెరి ,ప్రభాతవార్త :



ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషిచేయాలని ఎంపీడీఓ పెందోర్ మోతీరాం అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ప్రజా ప్రతినిధులు, ఆయాశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవికాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని మిషన్ భగీరథ సరఫరా అవుతున్నప్పటికి నీళ్లను ప్రజలు తాగేలా సర్పంచులు, కార్యదర్శులు అవగాహన కల్పించాలని సూచించారు. జీపీలకు కేటాయించిన ట్రాక్టర్లను ప్రైవేట్ పనుల్లో వాడకూడదని, గ్రామంలోని ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగితే బాధ్యులైన వారిపై చర్యలు గ్రామ పంచాయతీలోని సర్పంచ్, కార్యదర్శులు చర్యలు చేపట్టాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలో విద్యుత్ సరఫరా లేని కేంద్రాలో మీటర్లు పెట్టే బాద్యత గ్రామ పంచాయతీ వారిదేనని ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, ఎంపీవో సుదర్శన్ తెలిపారు. మండలంలో అదనంగా మరో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని సభ్యులు సభలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. సంక్షేమ, అభివృద్ధి పనుల్లో శాఖల వారిగా కేటాయించిన గడువులోపు పూర్తిచేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సెడ్మాకి దుర్పతాబాయి, ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, వైస్ఎంపీపీ సయ్యద్ అబూల్‌కలాం, ఎంపీవో సుదర్శన్, వైద్యాధికారి వెంకటేష్, ఏపీఓ మల్లయ్యతో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు,ఎంపీడీఓలు, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ స్మారక ఫుట్‌బాల్

ఆసిఫాబాద్ ,ప్రభాతవార్త :

రెబ్బెన మండలం గోలేటిలోని భీమన్న మైదానంలో 34వ శ్రీ వేణుగోపాల్ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంటన నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా జీఎం జి.దేవేందర్ తెలిపారు. ఈ పోటీలలో తెలుగు రాష్ట్రాల్లోని జట్లతో పాటు కోల్ బెల్ట్ జట్లు టోర్నమెంట్‌లో పాల్గొననున్నాయని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు టోర్నమెంట్ ప్రారంభోత్సవం మరియు 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున బెల్లంపల్లి ఏరియాలని లోని క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ కోరారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



ప్రస్తుత కాలంలో ప్రతీ విద్యార్థి చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ సర్వీసెస్ అథారిటి సెక్రటరి వెంకటేష్ తెలిపారు. శనివారం మండలంలోని బాబాపూర్ గ్రామంలో నెలకొన్ని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్, ఎడ్యూకేషన్ సొసైటి బాలికల పాఠశాలలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మౌళిక వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు. మంచి మార్కులు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్‌రె ఎక్కువగా వాడరాదని, సంబంధం లేకుండా ఇతర లింక్స్ వచ్చినప్పుడు ఓపెన్ చేయొద్దని పలు సూచనలు చేశారు. ఇట్టి విషయాన్ని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజీవ్‌రెడ్డి, విద్యాసాగర్, ఏఎస్ఐ వెంకటేశ్వర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ శోభాయాత్ర

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే శోభాయాత్రను జయప్రదం చేయాలని కమిటి నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేసల్లాపూర్ వీరాంజనేయస్వామి ఆలయ కమిటి ఆధ్వరనంయలో ఏప్రిల్ 2న ఆదివారం ఆంజనేయస్వామి దీక్ష స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ శోభాయాత్రలో స్వామికి పల్లకి, భక్తుల నృత్యాలు, భజనలతో ఉదయం 6.30 గంటలకు ఆలయం నుండి ప్రారంభమై పట్టణ వీధుల గుండా సాగుతుందన్నారు.

## గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి

కౌటాల ,ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ అధికారిపై ఉందని ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులతోకలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు వారి గ్రామాల పరిధిలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వేసవి ప్రధానంగా ఎండల తీవ్రత పెరుగుతున్నందున గ్రామాల్లో ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆరోగ్య సేవలు, ఉపాధి హామీ పనులు అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణిలు, బాలింతలకు అందేసేవలు, వ్యవసాయ పనులు,సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాల్సిన బాద్యత అధికారులదేనని ఎంపీపీ తెలిపారు. అధికారులు , ప్రజా ప్రతినిదులు సమన్వయంతో పనులు చేయాలని ఆయన సూచించారు. ఉత్తమ ఏపీవోగా ఎన్నికైన మండల ఏపీఓ పూర్ణిమను ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, ఎంపీడీఓ నసురుల్లాఖాన్,న రపజా ప్రతినిధులతో కలిసి ప్రశంస పత్రంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నసురుల్లాఖాన్, ఎంపీ ఓ మౌనిక, ఏపీఓ పూర్ణిమ, మండల స్థాయి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు కొత్త సిమ్ కార్డులు అందజేత

జైనూర్ ,ప్రభాతవార్త :



ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అపిస్టెంట్లకు ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన జియో సిమ్‌లను ఎంపీపీ కొమ్రం తిరుమల విశ్వనాథ్ అందించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో కొత్త సిమ్‌ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో పారదర్శకంగా పనులు జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు జరిగే చోట పనికి ముందు పనికి తర్వాత వివరాలు ఆన్‌లైన్‌లో నమోద చేసుకునేందుకు ఈ సిమ్‌క కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శుభోదయ, ఏపీఓ నగేష్ జుగాది రావు, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పుసం మారు, టెక్నికల్ అసిస్టెంట్ సలీం, ఫీల్డ్ అసిస్టెంట్లు బాబు, పండిత్ సుభాష్, తదితరులు ఉన్నారు.

## కేంద్రప్రభుత్వం పెంచినధరలను తగ్గించాలి

తొర్రూరు రూరల్, ఎప్రిల్01, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం ఏప్రిల్ 1నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తున్న ప్రాణాంతక వ్యాదినిరోదక మందులపై 12శాతం పెంచిన ధరలతోపాటు టోల్‌ట్యాక్సిలు, ఇతర వస్తువులపై విదించిన అదనపు ధరల పెంపును ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నాయకులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రదానిమోదీ అమిత్‌షాలు అచ్చేదిన్ అంటూ అధికారంలోకి వచ్చి గత 8సంవత్సరాలలో ఇప్పటికి పెంచిన పెట్రోల్, డీజిల్ భారాలతో పాటు నేటినుండి టివిలు, ఫ్రిడ్జిరేట్లు ఇతర గృహఅవసరాల వస్తువులపై పన్నుబారాన్ని వేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సబ్‌డివిజన్ కార్యదర్శి చింత నవీన్, సింగం యాకన్న, రాములు, అనిల్, దేవెందర్ తదితరులు పాల్గొన్నారు

## అకాడమిక్స్‌పై సమీక్షా సమావేశం

ముధోల్, ప్రభాతవార్త :



ఆర్జీయూకేటీ బాసరలో శనివారం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ వెంకటరమణ అధ్యక్షతన డైరెక్టర్ సతీష్ కుమార్‌తో కలిసి యూనివర్సిటి అధ్యాపకులకు అకాడమిక్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాడమిక్ ఇయర్ పూర్తవుతున్న సందర్భంలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు, ఎవల్యూషన్ ప్రక్రియ, వేసవి సెలవులు, పున: ప్రారంభం తరగతులు తదితర అంశాలపై సుధీర్ఘ చర్చ నిర్వహించారు. విద్యార్థుల క్రమశిక్షణపై డిసిప్లినరీ యాక్షన్ కమిటి పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్, హెచ్‌ఓడిలు, వివిధ విభాగాల ఇంచార్జిలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో పోలీసులు

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :

పెంచికల్‌పేట్ మండలంలోని కమ్మర్‌గాం గ్రామంలో పోలీసులు మీకోసంలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ విజయ్, పరీక్ష ప్యాడ్స్‌లను అందజేశారు. అనంతరం పాఠ శాలలోని విద్యా ర్థులతో మాట్లా డుతూ పరీక్షల సమ యంలోని సమయం వృద్ధా చేయడకుండా ఆరోగ్యం కాపాడుకుంటూ పరీక్షలకు సన్నద్ధం అవ్వాలని సూచించారు. గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్ మరియు నెట్ అందచేసి వ్యసనాలకు దూరం ఉంటు క్రీడాలకు దగ్గర అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



ఆలయ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని యువ నాయకుడు ప్రణయ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని బూరుగూడ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రభుత్వం, దాతలు ముందుకు వచ్చి కృషిచేయాలన్నారు. అనంతరం ఆలయానికి 2 సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. ప్రతీ ఏటా హనుమాన్ స్వాముల మాల ధారణ పెరగడంతో వారి సౌకర్యార్థం ఒక హాల్ నిర్మాణానికి ప్రభుత్వం ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గాసుల రంగయ్య స్వామి,యువ నాయకులు గడ్డల ప్రణయ్, సైదం నాగరాజు, మనుమాన్ స్వాములు గురు, సాగర్,ప్రకాంత్,పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

వేసవికాలం నేపథ్యంలో మండలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ మల్లికార్జున్, జడ్పీటిసి సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన సమీక్షలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని ప్రతీ గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలలను సరిచేయాలని సూచించారు. ముఖ్యంగా వేసవి కాలంలో మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, వైస్ ఎంపీపీ సుంకరి పెంటయ్య, ఎంపీడిఓ శశికళ, ఎలక్ట్రిక్ శాఖ ఏఈ ఫిరోజ్‌ఖాన్, ఐకేపి శ్రీనివాస్, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ కూలీకి పని కల్పించాలి

కౌటాల ,ప్రభాతవార్త :

ప్రతీ కూలికి పని కల్పించాలని ఎంపీపి విశ్వనాథ్ అన్నారు. మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉపాధి కూలీకి పని కల్పించాలని, అలాగే ఉపాధి హామీ పనులను వ్యవసాయదారులకు ఉపయోగపడేలా చేపట్టాలని అన్నారు. సగరు రోడ్లు, కుంటల ఏర్పాటు, చేపల పెంపకం, కుంటల ఏర్పాటు తదితర పనులు ఉన్నట్లు ఆయన తెలిపారు. జాబ్ కార్డులేని వారు దరఖాస్తు చేసుకోవాలని, కార్డు కలిగిన వారందరికి పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిజాబాయి, ఉసర్పంచ్ బదర్ కల్పన, ఎంపిటిసి బొమ్మకంటి మనీష్, కార్యదర్శి శ్రావణి, ఫీల్డ్ అపిస్టెంట్ మారుతి, ఉపాధి హామీ మేట్లు, కూలీలు ఉన్నారు.

# భట్టి విక్రమార్క పాదయాత్ర విజయవంతం చేద్దాం

**-డాక్టర్ దాసరపు శ్రీనివాస్**

మందమర్రి, ప్రభాతవార్త



శనివారం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో మేర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ విద్య ఫౌండేషన్ అధినేత డాక్టర్ దాసరపు శ్రీనివాస్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాల కోసం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇది బాధాకరమైన విషయమని అన్నారు. ప్రశ్నించే గొంతును ఈ ప్రభుత్వం నొక్కాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ నుండి రాహుల్ గాంధీ వరకు ప్రతి ఒక్కరూ పేద ప్రజల కోసం వారి సమస్యలను పరిష్కరించడం కోసం పని చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఆదివారం నుండి చెన్నూర్ నియోజకవర్గంలో 3 రోజుల పాటు భట్టి విక్రమార్క పాదయాత్ర ఉంటుందని గద్దెరాగడిలో తన ఇంటి నుండి ఆదివారం ఉదయం ర్యాలీగా బయలుదేరి వెళ్తానని ఈ ర్యాలిలో తన శ్రేయాభిలాషులు, స్నేహితులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని తనకు మదద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. భట్టి విర్కమార్క పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వ వైభవం లబిస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో చెన్నూర్ నియోజకవర్గంలో ఒక మార్పు ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాదయాత్రకు ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రావణ్, రాకేష్, యాదగిరి, అశోక్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# నమిల బేగంపేటలో చెక్కుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట, నమిల గ్రామాలలో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు శనివారం అందజేశారు. కాసుల సత్తయ్య రూ.60వేలు, నీల బాలరాజు రూ.40వేలు, పోకల బాలనర్సింహా రూ.27500, ఈరీటం సాయికిరణ్ రెడ్డి రూ.22500 విలువైన చెక్కులను అందజేశారు. అందుకు కృతజ్ఞతగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, అందుకు కృషి చేసిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వైస్ ఎంపిపి

నాగారం 01 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుని వంగూరి మల్లయ్య తల్లి వంగూరి మంగమ్మ శనివారం మృతి చెందగా వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల ఆమె కుటుంబాన్ని సందర్శించి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట సర్పంచ్ నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏశబోయిన గంగయ్య, సైదులు, వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు.

## చిరు ధాన్యాల ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

నాగారం 01 ప్రభాతవార్త



మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలోని అంగనివాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పఖ్వాడ్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటపల్లి సుధాకర్ శనివారం మాట్లాడుతూ చిరు ధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని చిరు ధాన్యాల ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు అని ఆయన అన్నారు. అంగనివాడి సిబ్బంది గర్భిణీలకు మరియు బాలింలకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించి పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జలగం ఏకసామి, ఏఎన్ఎం స్వప్న, అంగనివాడి టీచర్ కవిత, లింగమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదిరులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ పరిశీలన

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

బిజెపి మహిళా మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను, అర్బన్ హెల్త్ సెంటర్‌ను బిజెపి జాతీయ కార్యదర్శి పద్మజా మీనన్ పరిశీలించారు. అనంతరం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా అడ్డుకుంటుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం 2018లో దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టినప్పటికీ నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో అమలు కాకపోవడం వలన ఎంతో మంది ప్రజలు అనారోగ్యంతో భాదపడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తామే అమలు చేస్తున్నామంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, బండారు శైలజ, నీరజ, రావెళ కాశమ్మ, హైమావతి, భవాని, గుగులోతు ధార, గోలి మధుసూదన్‌రెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మునుగోడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండల పరిధిలోని పులిపలుపుల గ్రామానికి చెందిన సింగం లక్ష్మమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం యువజన సంఘం నాయకులు పగిళ్ల రాము లబ్దిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాలకు సీఎం సహాయనిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గర్భిణి స్త్రీలకు బాలింతకు పోషక విలువలు ఉన్న ఆహారంపై అవగాహన సదస్సు

మందమర్రి, ప్రభాతవార్త



శనివారం మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామంలో పోషక పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడి సెంటర్ పోషణపక్ష ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలింతలకు, గర్భిణి స్త్రీలకు, మిల్లేట్స్ పై పోషక విలువలు ఉన్న ఆహారంపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలో వెల్ బేబి షో నిర్వహించి గెలిచిన పిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వొడ్నాల కొమురయ్య, సూప్‌ర్వైజర్ సంధ్య, సిస్టర్ గ్లోరీ, అంగన్‌వాడి టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన శ్రీరాంపూర్ ఏరియా

నస్పూర్, ప్రభాతవార్త

అత్యధికంగా భూగర్భ గనులు ఉన్న శ్రీరాంపూర్ ఏరియా 2022-23 వార్షిక సంవత్సరానికి 66.4 లక్షల టన్నులను గాను, 67.9లక్షల టన్నుల బొగ్గును వెలికి తీసి వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు శ్రీరాంపూర్ ఎస్వోటు జియం త్యాగరాజు తెలిపారు. శనివారం జియం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా ఎప్పుడు లేని విధంగా అనేక రికార్డులు నెలకొల్పిందన్నారు. అధికారులు, ఉద్యోగులు, రాక్మిక సంఘాల నాయకుల సహకారంతో వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామిన అంతే కాకుంగా మార్చి 29న రికార్డు స్థాయిలో ఒక్క రోజులోనే 33.225 టన్నుల ఉత్పత్తి 36.281 టన్నుల బొగ్గు రవాణా చేశామని తెలిపారు. ఉత్పత్తిలో ఆర్కే 5గని 109 శాతం, ఆర్కే 6 గని 117 శాతం, ఆర్కే 7గని 94 శాతం, ఆర్కే న్యూటెక్ గని 113 శాతం, ఎస్ ఆర్పి 1గని 200శాతం, ఎస్‌ఆర్పి3 గని 142 శాతం. ఐకె1ఎ గని 199 శాతం, భూగర్భ గనులు 134 శాతంతో, ఎస్‌ఆర్పి ఓసిపి 89 శాతం, ఐకె ఓసీపీ 100 శాతంతో శ్రీరాంపూర్ ఏరియా 102 శాతంతో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం(పర్సనల్) అరవింద రావు, డిజియం(ఐఈడి) చీరంజీవులు, సినియర్ పిఓ కాంత రావు తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ ఎస్సై బదిలీ

హాజీపూర్, ప్రభాతవార్త

హాజీపూర్ ఎస్సై ఉదయ్ కిరణ్ బదిలీ అయ్యారు. శనివారం కమిషనరేట్ పరిధిలో గల 20మంది ఎస్సైలకు స్థానచలనం కలిగింది. ఇందులో భాగంగా హాజీపూర్ ఎస్సై ఉదయ్ కిరణ్ కొమురం భీం జిల్లాకు బదిలీ అయ్యారు. గోదావరిఖని 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జె.నరేష్ కుమార్ హాజీపూర్‌కు బదిలీపై రానున్నారు

## ఆశా కార్యకర్తలు భగవంతునితో సమానం

**బీజేపీ జార్ఖండ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునిత్‌రాయ్**

దంతాలపల్లి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

కరోనా వైరస్ కష్టకాలంలో పనిచేసిన ఆశాకార్యకర్తలు భగవంతునితో సమానమని బీజేపీ జార్ఖండ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునిత్‌రాయ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని అంగన్వాడీకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎన్ఎం, ఆశాలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వ నిధులను రాష్ట్రప్రభుత్వం సొంత ఖజానాలో వేసుకొని అర్హులకు అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలను కోరారు. అదేవిధంగా వైద్యఆరోగ్యకేంద్రంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌ద్వారా అందుబాటులో ఉండాలని కోరారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లేబర్ బోర్డు సభ్యుడు పాదూరి కరుణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు, మహిళామోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవికనాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి మహేష్, గుగులోతు లక్ష్మణ్‌నాయక్, పూర్ణచందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సందెల్ల శ్రీనివాస్, దాసరి మురళి, సాయికుమార్, చింత శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.